ప్రతి సమస్యపై మా పోరాటం

DSP NEWS

STAR తెలుగు DSP NEWS

ప్రతి సమస్య పై మా పోరాటం

నేటి మా అక్షరం మీ

APTEL/25/A4678

# ఆయుధం

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్‌లో నేటి మా అక్షరం మీ ఆయుధం తెలుగు దిన పత్రికలో పని చేయుటకు ఆసక్తి కలిగిన రిపోర్టర్లు కావలెను.

మీ పరిసర ప్రాంతాలలో ప్రజల సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను వెంటనే పరిష్కరించే దిశలో పనిచేయాలనుకునే వారికీ అవకాశం కల్పించడమే కాకుండా అండగా నిలబడుతుంది. నేటి మా అక్షరం మీ ఆయుధం

స్టేట్ బ్యూరోలు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.

సంప్రదించవలసిన సెల్ నెం: 7660950331



అమలాపురం సంపుటి : 01 సంచిక: 267 ఎడిటర్: దడాల త్రిమూర్తులు 24 అక్టోబర్ 2026 శనివారం పేజీలు 4 వెల: 1.00

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, తూర్పు గోదావరి జిల్లా,కాకినాడ జిల్లా, పోలవరం, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా


## రేపుఢిల్లీకి సీఎంచంద్రబాబు.

### అర్ధరాత్రికి తిరిగి అమరావతికి..



ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు రేపు ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. మధ్యాహ్నం బయలుదేరి అర్ధరాత్రికి అమరావతి చేరుకోనున్నారు. కేంద్ర పెద్దలతో భేటీ ఆసక్తికరం. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రేపు ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. రేపు మధ్యాహ్నం ఆయన అమరావతి నుంచి ఢిల్లీకి బయలుదేరనున్నారు. పర్యటన ముగించుకుని అదే రోజు అర్ధరాత్రికి తిరిగి అమరావతికి చేరుకోనున్నారు. మ్యాప్‌లు చూడండి ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటన


▶▶ మిగతా 2 లో


## విజయసాయిరెడ్డిని కలిసిన వైఎస్ షర్మిల..

### భేటీవెనుక రాజకీయచర్చ

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒకప్పుడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషించి, ప్రస్తుతం మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి రాజకీయంగా ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒకప్పుడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషించి, ప్రస్తుతం మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి రాజకీయంగా దూరమైన ఇద్దరు ముఖ్య నేతల భేటీ తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, ఇటీవల వైసీపీని వీడిన మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనతో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. బుధవారం జరిగిన ఈ భేటీ పైకి కుటుంబ వేడుక ఆహ్వానమే అయినప్పటికీ, రాష్ట్రంలో మారుతున్న రాజకీయ సమీకరణాల నేపథ్యంలో ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. తన కుమార్తె అంజలి వివాహ ఆహ్వాన పత్రికను విజయసాయి రెడ్డికి స్వయంగా అందజేసిన వైఎస్ షర్మిల, కుటుంబసమేతంగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరారు.


▶▶ మిగతా 2 లో




## ఎస్‌బీఐ డేటాలీక్

### 3,897మంది ఖాతాదారులకు

## అలర్ట్.!



దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాదారులకు సంబంధించిన కీలక సమాచారం డార్క్‌వెబ్‌లో లీకైనట్లు వస్తున్న వార్తలపై బ్యాంక్ మేనేజ్‌మెంట్ దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాదారులకు సంబంధించిన కీలకసమాచారం డార్క్‌వెబ్‌లో లీకైనట్లు వస్తున్న వార్తలపై బ్యాంక్ మేనేజ్‌మెంట్ కీలక ప్రకటన విడుదల చేసింది. ఇటీవలజరిగిన ఒకసైబర్ ఘటనలో సుమారు 3,897 మంది ఖాతాదారులకు సంబంధించిన వ్యక్తిగత వివరాలు డార్క్‌వెబ్‌లో బయటపడిన మాట వాస్తవమేనని ఎస్‌బీఐ స్పష్టం చేసింది.


▶▶ మిగతా 2 లో


## ఓటర్ల జాబితాపై రగడ.

### సీఈసీ రాజీనామాకు పార్టీల డిమాండ్!

తమిళనాడులో ఎన్నికల సంఘం (ఈసీ) నిర్వహించిన అఖిలపక్ష సమావేశం తీవ్ర రాజకీయ దుమారానికి దారితీసింది. రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక తమిళనాడులో ఎన్నికల సంఘం (ఈసీ) నిర్వహించిన అఖిలపక్ష సమావేశం తీవ్ర రాజకీయ దుమారానికి దారితీసింది. రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ అంశంపై చర్చించేందుకు ప్రధాన ఎన్నికల అధికారి అర్చన పట్నాయక్ సచివాలయంలో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అయితే, గతంలో నిర్వహించిన ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భారీ ఎత్తున అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ అధికార డీఎంకే, మిత్రపక్షాలైన కాంగ్రెస్, వీసికె, లెఫ్ట్ పార్టీలతో పాటు జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని టీవికె తదితర పార్టీలు ఈ భేటీని బహిష్కరించాయి.


▶▶ మిగతా 2 లో






## ఒకేఇంట్లో రెండుజెండాలు.

### ఎన్నికలబరిలో తోటికోడళ్లు.

ఇంట్లో కలిసుండే తోటికోడళ్లు.. రాజకీయాల్లోకి వచ్చేసరికి పరస్పరం తలపడే ప్రత్యర్థులుగా మారితే ఎలా ఉంటుంది? సరిగ్గా అలాంటి రసవత్తర సమరానికే పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట మండలం వేదికైంది. ఒకే ఇంటి తోటికోడళ్లు జనసేన, వైసీపీ తరఫున ఎన్నికల బరిలోకి దిగడం ఇప్పుడు స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఏలూరు : స్థానిక సంస్థల ఎన్నికలు అనగానే పల్లెల్లో రాజకీయ వేడి రాజుకుంటుంది. పార్టీల మధ్య హోరాహోరీ పోరు సహజమే అయినా, ఒకే ఇంటికి చెందిన తోటి కోడళ్లు రెండు ప్రధాన పార్టీల తరఫున ప్రత్యర్థులుగా బరిలోకి దిగితే? అచ్చం అలాంటి ఆసక్తికర, రసవత్తర దృశ్యమే పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట మండలంలో చోటుచేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మహిళలు వేర్వేరు పార్టీల కండువాలు కప్పుకుని ఎన్నికల బరిలో తలపడుతుండటం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది.

**బోడపాటివారింట్లో రాజకీయసమరం:** పెదమల్లం ఎంపీటీసీ స్థానానికి నామినేషన్ల ఘట్టం ఉత్కంఠగా సాగింది. గ్రామానికి చెందిన బోడపాటి కుటుంబం ఇప్పుడు నియోజకవర్గంలోనే సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచింది. ఒకే ఇంటికి చెందిన తోటి కోడళ్లు ప్రత్యర్థి పార్టీల తరఫున నామినేషన్లు సమర్పించారు. బోడపాటి మంగాదేవి జనసేన పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. బోడపాటి సుప్రియ.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) తరఫున పోటీకి దిగారు. ఆచంట ఎంపీడీవో కార్యాలయంలో వీరిద్దరూ తమ నామినేషన్ పత్రాలను అధికారులకు సమర్పించారు. కుటుంబ సభ్యులుగా ఇంట్లో కలిసుండే ఇద్దరు మహిళలు, ప్రజాక్షేత్రంలోకి వచ్చేసరికి సైద్ధాంతిక వైరుధ్యాలతో రాజకీయ ప్రత్యర్థులుగా మారడం సర్వత్రా ఆసక్తి రేకెత్తిస్తోంది.

**గ్రామస్తుల్లో తీవ్రఉత్కంఠ:** ఒకే ఇంటికి చెందిన ఇద్దరు కోడళ్లు రంగంలో ఉండటంతో పెదమల్లం గ్రామ ఓటర్లలో గందరగోళంతో పాటు తీవ్ర ఉత్కంఠ నెలకొంది. కుటుంబ బంధాలు ఎలా ఉన్నా, రాజకీయాల్లో ఎవరికి వారే గెలుపే లక్ష్యంగా ప్రచారానికి సిద్ధమవుతున్నారు. ఒకవైపు జనసేన కేడర్ మంగాదేవికి మద్దతుగా ప్రచారం మొదలుపెడుతుండగా, మరోవైపు వైసీపీ శ్రేణులు సుప్రియను గెలిపించేందుకు వ్యూహాలు రచిస్తున్నాయి.బంధువులు, స్థానిక ఓటర్లు ఎటువైపు మొగ్గు చూపుతారు? ఈ 'తోటికోడళ్ల సమరం'లో పెదమల్లం ఓటరు దేవుళ్లు ఎవరిని గెలిపిస్తారో చూడాలి మరీ.

## ఏపీ రావణకాష్టం.. బాబుసర్కార్

## అష్ట కుట్రలు!

తాడేపల్లి: ఏపీని రావణకాష్టంగా మార్చేలా అష్టకుట్రలు పన్నారంటూ చంద్రబాబు సర్కార్‌పై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ. కుట్రలకు పితామహుడు చంద్రబాబేనని. ఫోర్జరీ, మోసాలు, కుట్రలు తారాస్థాయికి చేరాయన్నారు. చంద్రబాబు, ఎస్ఈసీ ఆధ్వర్యంలో కుట్రలు జరుగుతున్నాయంటూ వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



నామినేషన్ల ప్రక్రియలో ఎనిమిది కుట్రలు:

- » పోటీచేయాలనుకునే అభ్యర్థులను పోలీసులపేరుతో పిలిపించి బెదిరించడం, బైండోవర్ చేయడం, ముందస్తు అరెస్టులకు పాల్పడడం అభ్యర్థులకు
- » సహకరించే పార్టీ నాయకులను గృహ నిర్బంధంచేసి నామినేషన్లకు వెళ్లకుండా అడ్డుకోవడం.
- » నామినేషన్ కేంద్రాలవద్ద అధికారపార్టీ శ్రేణులను మోహరించి ప్రతిపక్ష అభ్యర్థులను లోపలికి వెళ్లనివ్వకపోవడం.
- » నామినేషన్ పత్రాలను లాక్కొని చింపేయడం, అధికారుల ఎదుటే దాడులకు పాల్పడడం.
- » దాడులను అడ్డుకోకుండా,బాధితులైన వైయస్ఆర్‌సీపీ అభ్యర్థులనే కేంద్రాల నుంచి బయటకు పంపించడం
- » దాడులకు గురైన అభ్యర్థులు, వారికి సహకరించిన నాయకులపైనే కేసులు నమోదు చేసి భయభ్రాంతులకు గురిచేయడం
- » స్క్రూటినీ పేరుతో నామినేషన్లుతిరస్కరించడం, అభ్యర్థుల సంతకాలను ఫోర్జరీచేసి ఉపసంహరించుకున్నట్లు చూపించడం
- » బెదిరింపులు, ఒత్తిళ్లతో అభ్యర్థులను నామినేషన్లు ఉపసంహరించుకునేలా చేయడం.

» 'ప్రజలకు చేసిన మంచిని చూపించి ఓట్లు అడగాల్సిన చంద్రబాబు, ఎన్నికల్లో పోటీనే లేకుండా చేసేందుకు కుట్రలు చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లోనూ సంక్షేమ పథకాలను అమలు చేసి, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 95 శాతం నెరవేర్చి ఎన్నికలకు వెళ్లింది. గత ఎన్నికల్లో ప్రజలకు చేసిన పనుల ప్రోగ్రెస్ రిపోర్టు చూపించి 86 శాతం స్థానాల్లో విజయం సాధించాం. నేడు సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీల అమలుపై ప్రజలు చంద్రబాబును నిలదీస్తున్న పరిస్థితి ఉంది. ప్రజల్లో వ్యతిరేకత పెరగడంతో ఎన్నికలనే స్వేచ్ఛగా జరగనివ్వకుండా అడ్డంకులు సృష్టిస్తున్నారు" అని వైఎస్ జగన్ మండిపడ్డారు.

## బిగ్‌బీ, దిల్జిత్‌లకు

## 'ఖలిస్థాన్'బెదిరింపు మెయిల్

### అమితాబ్ నివాసంవద్ద కట్టుదిట్టమైన భద్రత!



అమితాబ్ బచ్చన్ నివాసం జల్సాపై గ్రెనేడ్ దాడి, దిల్జిత్ దొసాంజ్ కచేరీలో ఆత్మాహుతి దాడి చేస్తామని బీఎంసీకి బెదిరింపు ఈమెయిల్ వచ్చింది.


▶▶ మిగతా 2 లో

మిగతా 2 లో

# బిగ్‌బీ, దిల్జిత్‌లకు 'ఖలిస్థాన్' బెదిరింపుమెయిల్:

పోలీసులు తనిఖీలు చేపట్టారు. బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ మరియు ప్రముఖ గాయకుడు, నటుడు దిల్జిత్ దొసాంజ్‌లను లక్ష్యంగా చేసుకుని వచ్చిన ఒక భయానక బెదిరింపు ఈమెయిల్ వాణిజ్య రాజధాని ముంబైలో తీవ్ర కలకలం రేపింది. బిగ్ బీ అమితాబ్ బచ్చన్ నివాసంపై గ్రెనేడ్‌తో దాడి చేస్తామని, దిల్జిత్ దొసాంజ్ సంగీత కచేరీలో ఆత్మాహుతి దాడికి పాల్పడతామంటూ ఆగంతకులు పంపిన మెయిల్‌తో ముంబై పోలీసులు మరియు బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్ అప్రమత్తమయ్యారు. బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంతో పాటు ముంబై మేయర్ రీతూ తవ్డే కార్యాలయానికి ఈ బెదిరింపు ఈమెయిల్ వచ్చింది. 'స్మిత్ జాన్సన్' అనే వ్యక్తి పేరుతో, 'ఖలిస్థాన్' అనే పదాన్ని సబ్జెక్టుగా పెట్టి ఈ మెయిల్‌ను పంపినట్లు అధికారులు గుర్తించారు. ఈ ఈమెయిల్‌లో జుహూలోని అమితాబ్ బచ్చన్ నివాసం 'జల్సా'పై గ్రెనేడ్లతో దాడి చేస్తామని స్పష్టంగా పేర్కొన్నారు. దీనికి తోడు నవంబర్ 27న మహాలక్ష్మి రేస్‌కోర్స్‌లో జరగనున్న దిల్జిత్ దొసాంజ్ లైవ్ మ్యూజిక్ కాన్సర్ట్‌లో మానవ బాంబుతో ఆత్మాహుతి దాడికి తెగబడతామని హెచ్చరించారు. ఈ రెండింటితో పాటు కొన్ని ప్రముఖ పాఠశాలలు మరియు మేయర్ కార్యాలయాన్ని కూడా టార్గెట్ చేస్తామని మెయిల్‌లో ఉండటం గమనార్హం. ఈమెయిల్ అందిన వెంటనే బీఎంసీ అధికారులు ముంబై పోలీసులను అప్రమత్తం చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు, బాంబ్ స్క్వాడ్ మరియు డాగ్ స్క్వాడ్ బృందాలు అమితాబ్ బచ్చన్ నివాసం 'జల్సా' వద్ద, అలాగే మహాలక్ష్మి రేస్‌కోర్స్ ప్రాంగణంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టాయి. అయితే, సోదాల్లో ఎటువంటి అనుమానాస్పద వస్తువులు లేదా పేలుడు పదార్థాలు లభించలేదని పోలీసులు ధ్రువీకరించారు. అయినప్పటికీ, దీనిని తీవ్రమైన భద్రతా ముప్పుగా పరిగణించి అమితాబ్ నివాసం వద్ద భద్రతను భారీగా పెంచారు. ఇటీవల అక్టోబర్ 30న ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరగాల్సిన దిల్జిత్ దొసాంజ్ సంగీత కచేరీకి భద్రతా కారణాల దృష్ట్యా ఢిల్లీ పోలీసులు అనుమతి నిరాకరించారు. ఆ ఘటన జరిగి కొద్ది రోజుల్లోనే ముంబైలో సైతం ఇలాంటి సంచలన బెదిరింపు రావడంతో అభిమానులు, అధికారులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం ఈ ఈమెయిల్ ఏ ఐపీ అడ్రస్ నుంచి వచ్చింది? దీని వెనుక ఉన్నది ఎవరు? అనే కోణంలో సైబర్ క్రైమ్ పోలీసులు సమగ్ర దర్యాప్తు జరుపుతున్నారు

# నవంబరునుంచి చింతలపూడి పనులుపునఃప్రారంభం..

## పోలవరం కుడి, ఎడమ కాలువల విస్తరణపై సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి.



అమరావతి అక్టోబర్ 24 నేటి మాఅక్షరం మీఆయుధం

నవంబరు నుంచి చింతలపూడి పనులు ప్రారంభించాలని సీఎం చంద్రబాబు ఆదేశం. 2028 డిసెంబరు నాటికి 36 ప్రాధాన్య ప్రాజెక్టుల పూర్తికి లక్ష్యం రాష్ట్రంలో సాగునీటి వనరుల అభివృద్ధి, ప్రాజెక్టుల నిర్మాణం, నదుల అనుసంధానం, వర్షపు నీటి సద్వినియోగంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ ఏడాది నవంబరు నుంచే చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులను పునఃప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే పర్యావరణ అనుమతులు లభించినందున పనుల్లో మరింత జాప్యం జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో గుర్తించిన 36 ప్రాధాన్య సాగునీటి ప్రాజెక్టులను నిర్దేశిత గడువుల్లో పూర్తి చేయడంతోపాటు, 2028 డిసెంబరు నాటికి వాటిని అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించిన రాజకీయ కార్యకలాపాలతో బిజీగా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు జలవనరుల శాఖపై రెండు గంటలకు పైగా సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో సాగునీటి అవసరాలు, ప్రాజెక్టుల పురోగతి, కాలువల సామర్థ్యం, భూగర్భ జలాల పెంపు, రాబోయే తుపాను వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా తాగునీరు, ప్రతి ఎకరాకూ సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

**నవంబరు నుంచి చింతలపూడి పనులు చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులను:** నవంబరు నుంచి తిరిగి ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ ప్రాజెక్టు ద్వారా సాగునీటి అవసరాలను తీర్చడంతోపాటు వ్యవసాయానికి నీటి లభ్యతను మెరుగుపరిచే అవకాశాలున్న నేపథ్యంలో పనులను వేగవంతం చేయాలని సూచించారు. పర్యావరణ అనుమతులు వచ్చినందున మిగిలిన ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేసి క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రాజెక్టుల నిర్మాణంలో అనవసర జాప్యాన్ని నివారించాలని, ఇప్పటికే ప్రారంభించిన పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లాలని సీఎం పేర్కొన్నారు. నిధులు, సాంకేతిక అంశాలు, అనుమతులు వంటి సమస్యలు ఎదురైతే వాటిని గుర్తించి పరిష్కార మార్గాలను అన్వేషించాలని సూచించారు. సాగునీటి ప్రాజెక్టులు పూర్తయితేనే రైతులకు ఆశించిన ప్రయోజనం అందుతుందని, అందువల్ల పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ అవసరమని స్పష్టం చేశారు.

**36 ప్రాధాన్య ప్రాజెక్టులకు గడువులు:** రాష్ట్రవ్యాప్తంగా గుర్తించిన 36 ప్రాధాన్య సాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్య క్రమంలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. 2028 డిసెంబరు నాటికి అన్ని ప్రాజెక్టులనూ అందుబాటులోకి తీసుకొచ్చేలా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఉత్తరాంధ్రలోని సాగునీటి ప్రాజెక్టులతోపాటు ఇతర ప్రాంతాల్లో కొనసాగుతున్న పనులను కూడా నిర్దేశిత గడువులకు అనుగుణంగా పూర్తి చేయాలని చెప్పారు. ప్రాజెక్టుల నిర్మాణం పూర్తిచేయడమే కాకుండా, వాటి ద్వారా అందుబాటులోకి వచ్చే నీటిని సమర్థంగా వినియోగించుకునే వ్యవస్థను అభివృద్ధి చేయాలని సీఎం పేర్కొన్నారు. నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం, కాలువల ద్వారా నీటి సరఫరాను మెరుగుపరచడం, చివరి ఆయకట్టు వరకు నీరు చేరేలా చర్యలు తీసుకోవడం ముఖ్యమని వివరించారు. ఇందుకోసం ప్రాజెక్టుల వారీగా లక్ష్యాలు నిర్దేశించి, పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని అధికారులకు సూచించారు. పోలవరం కాలువల సామర్థ్యం పెంపుపై దృష్టి పోలవరం ప్రాజెక్టు విషయంలో సాంకేతిక ప్రమాణాలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని చంద్రబాబు స్పష్టం చేశారు. నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో రాజీపడకూడదని, ప్రామాణిక కార్యాచరణ విధానాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. అత్యుత్తమ నిపుణులను నియమించి, ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాలని సూచించారు. పోలవరం ప్రాజెక్టులో ఇప్పటివరకు 90.2 శాతం సివిల్ పనులు పూర్తయినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రధాన కట్టడమైన ఎర్త్ కమ్ రాక్‌ఫిల్ డ్యామ్‌లో గ్యాప్–1, గ్యాప్–2 పనులను వేగంగా పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. నిపుణుల కమిటీ పలుమార్లు ప్రాజెక్టును సందర్శించి నిర్మాణ పనుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేసినట్లు వెల్లడించారు. పోలవరం కుడి, ఎడమ ప్రధాన కాలువల పనులను 2027 మార్చి నాటికి పూర్తి చేయాలని ముఖ్యమంత్రి గడువు విధించారు. ఈ కాలువల ద్వారా గరిష్ఠ స్థాయిలో నీటిని తరలించేలా సామర్థ్యాన్ని పెంచాలని సూచించారు. ప్రాజెక్టు నిర్మాణం పూర్తయిన తర్వాత నీటిని సమర్థంగా వినియోగించుకునేందుకు కాలువల వ్యవస్థ బలోపేతం కావాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు వద్ద నిర్మిస్తున్న ఐకానిక్ బ్రిడ్జి పనులను కూడా పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ఈ వంతెన రాకపోకలకు ఉపయోగపడటంతోపాటు పర్యాటక అభివృద్ధికి దోహదపడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గోదావరి నుంచి కావేరి వరకు నీటి తరలింపు రాష్ట్రంలో నీటి లభ్యతను పెంచేందుకు నదుల అనుసంధానంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి తెలిపారు. గోదావరి—పెన్నా అనుసంధానానికి సంబంధించి కార్యాచరణ ప్రారంభించాలని, గోదావరి నుంచి కావేరి వరకు నీటిని తరలించే అవకాశాలను పరిశీలిస్తూ ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. నదుల అనుసంధానం ద్వారా నీటి లభ్యత ఎక్కువగా ఉన్న ప్రాంతాల నుంచి అవసరమైన ప్రాంతాలకు నీటిని తరలించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. ఇందుకు సంబంధించి సాంకేతిక, ఆర్థిక అంశాలను అధ్యయనం చేసి, దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. ప్రకాశం బ్యారేజీకి ఎగువన, దిగువన వైకుంఠపురం, చోడవరం ప్రాంతాల్లో ఆనకట్టలు నిర్మించడం ద్వారా 14 టీఎంసీల నీటిని నిల్వ చేసే అవకాశాలను పరిశీలించాలని సీఎం సూచించారు. నీటి నిల్వ సామర్థ్యం పెరిగితే సాగునీరు, తాగునీటి అవసరాలను మెరుగ్గా తీర్చవచ్చని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న ఎత్తిపోతల పథకాలన్నీ క్రియాశీలకంగా పనిచేసేలా నిర్వహణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కాలువల ద్వారా నావిగేషన్ వ్యవస్థ సాగునీటి అవసరాలతోపాటు అంతర్గత జల రవాణా అభివృద్ధికి కూడా ప్రాధాన్యం ఇవ్వాలని చంద్రబాబు సూచించారు. భద్రాచలం నుంచి రాజమహేంద్రవరం, విజయవాడ మీదుగా విశాఖపట్నం వరకు అంతర్గత జల రవాణాకు అవసరమైన నావిగేషన్ వ్యవస్థను అభివృద్ధి చేసే అవకాశాలను పరిశీలించాలని అధికారులకు ఆదేశించారు. పోలవరం కుడి, ఎడమ కాలువల విస్తరణ, సామర్థ్య పెంపు అంశాలను పరిశీలిస్తూ జల రవాణాకు అనువైన మౌలిక సదుపాయాలపై ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. జల రవాణా వ్యవస్థ అభివృద్ధి ద్వారా భవిష్యత్తులో సరకు రవాణా, ప్రాంతీయ అనుసంధానం, ఆర్థిక కార్యకలాపాలకు అవకాశాలు మెరుగుపడేలా చూడాలని తెలిపారు. జలధార—జలహారతి నిరంతర కార్యక్రమం వర్షపు నీటిని ఒడిసిపట్టడం, భూగర్భ జలాలను పెంచడం, చెరువులు, రిజర్వాయర్లలో నీటి నిల్వలను మెరుగుపరచడం లక్ష్యంగా చేపట్టిన జలధార—జలహారతి కార్యక్రమాన్ని నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమం రెండో దశను మార్చి 31 వరకు కొనసాగిస్తూ 150 రోజుల కార్యక్రమంగా అమలు చేయాలని సూచించారు. ఉపాధి హామీ పథకం వీబీజీ రామ్ జీతో అనుసంధానం చేసి అవసరమైన పనులు చేపట్టాలని తెలిపారు. 2027 ఏప్రిల్ 1 నుంచి మూడో దశ కార్యక్రమాన్ని ప్రారంభించాలని సీఎం ఆదేశించారు. భూగర్భ జలమట్టాలను మూడు మీటర్లకు పైగా పెంచే లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టాలని సూచించారు. వర్షపు నీరు వృథాగా సముద్రంలోకి వెళ్లకుండా సాధ్యమైనంత మేరకు నిల్వ చేసుకునే చర్యలు తీసుకోవాలని చెప్పారు. చెరువులు, రిజర్వాయర్ల పునరుద్ధరణ, నీటి నిల్వ సామర్థ్యం పెంపు, నీటి ప్రవాహ మార్గాల నిర్వహణపై దృష్టి పెట్టాలని సీఎం పేర్కొన్నారు. వర్షపు నీటిని సమర్థంగా వినియోగించుకోవడం ద్వారా భూగర్భ జలాలపై ఒత్తిడిని తగ్గించవచ్చని, కరువు పరిస్థితులను ఎదుర్కొనే సామర్థ్యం పెరుగుతుందని వివరించారు. కాలువల ఆధునికీకరణ.. చివరి ఎకరాకూ నీరు ప్రస్తుతం ఉన్న కాలువల వ్యవస్థను బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. డెల్టా ఆధునికీకరణ పనులను చేపట్టి కాలువల నిర్వహణను మెరుగుపరచాలని, పూడికను తొలగించి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాలువల లాకులు, షట్టర్లు, గేట్ల నిర్వహణను పటిష్ఠం చేయాలని చెప్పారు. కాలువలపై సౌర విద్యుత్ ఫలకాలు ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి చేసే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. అందుబాటులో ఉన్న జలవనరులను సమర్థంగా నిర్వహించడంతోపాటు, జలహారతి కార్పొరేషన్ ద్వారా జలవనరుల శాఖకు ఆదాయం సమకూర్చే మార్గాలను అన్వేషించాలని ఆదేశించారు. వర్షపాతం తక్కువగా ఉన్నప్పటికీ ప్రకృతి వ్యవసాయం వంటి విధానాల ద్వారా వ్యవసాయ ఉత్పత్తిపై ప్రతికూల ప్రభావాన్ని తగ్గించే అవకాశాలను పరిశీలించాలని సీఎం సూచించారు. సాగునీటి నిర్వహణ, వ్యవసాయ పద్ధతుల మెరుగుదల, నీటి పొదుపుపై రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు. తుపాను వర్షాలపై ముందస్తు చర్యలు బంగాళాఖాతంలో ఏర్పడనున్న తుపాను ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. వాతావరణ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో కురిసే వర్షాలను సద్వినియోగం చేసుకునేలా రిజర్వాయర్లు, చెరువులను నింపేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. అదే సమయంలో అధిక వర్షాల వల్ల వరదలు ఏర్పడే పరిస్థితులను ముందుగానే అంచనా వేసి, వరద నిర్వహణకు అవసరమైన కార్యాచరణను సిద్ధం చేయాలని ఆదేశించారు. వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం, భూగర్భ జలాలను పెంచడం, సాగునీటి వనరులను సమర్థంగా నిర్వహించడం ద్వారా కరువు పరిస్థితులను ఎదుర్కోవచ్చని సీఎం పేర్కొన్నారు. విపత్తుల నిర్వహణ, వరద నియంత్రణ, నీటి నిల్వల నిర్వహణకు సంబంధించిన శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రైతులకు గరిష్ఠ ప్రయోజనం లక్ష్యం రాష్ట్రంలో జలవనరుల సమర్థ నిర్వహణ, నదుల అనుసంధానం, ప్రాజెక్టుల నిర్మాణం, కాలువల ఆధునికీకరణ వంటి అంశాలన్నింటినీ సమగ్ర దృక్పథంతో అమలు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రతి ఇంటికీ తాగునీరు, ప్రతి ఎకరాకూ సాగునీరు అందించాలనే లక్ష్యాన్ని సాధించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రాజెక్టులు, కాలువలు, చెరువులు, రిజర్వాయర్ల నిర్వహణలో నిర్లక్ష్యానికి తావులేకుండా చూడాలని, అందుబాటులో ఉన్న నీటిని ప్రాధాన్యాల ప్రకారం వినియోగించుకోవాలని ఆదేశించారు. వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం నుంచి సాగునీటిని చివరి ఎకరాకు చేర్చడం వరకు ప్రతి దశలో సమర్థమైన నిర్వహణ అవసరమని పేర్కొన్నారు. ఈ సమీక్షలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, చీఫ్ ఇంజనీర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రాజెక్టుల పురోగతి, భవిష్యత్తు కార్యాచరణ, తుపాను వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు.

# ఎస్‌బీఐ డేటాలీక్. 3,897మంది ఖాతాదారులకు అలర్ట్.!

అయితే, ప్రభావితమైన ఖాతాదారుల బ్యాంకు ఖాతాల్లోని నగదు, నిల్వలు మాత్రం పూర్తిగా సురక్షితంగా ఉన్నాయని, ఎవరి సొమ్ముకూ ఎలాంటి ప్రమాదం లేదని స్పష్టమైన భరోసా కల్పించింది. ఈ మేరకు ప్రభావితమైన ఖాతాదారులందరికీ ఈమెయిల్ లేదా వాట్సాప్ ద్వారా వ్యక్తిగతంగా సమాచారం అందించినట్లు శుక్రవారం సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. స్టాక్ ఎక్స్ఛేంజీకి నివేదిక. లీకైన వివరాలజాబితా ఈవారంలోనే తన ఖాతాదారుల సమాచారానికి సంబంధించిన డేటాలీక్ ఘటనను ఎస్‌బీఐ ధ్రువీకరించింది. డార్క్‌వెబ్‌లో అందుబాటులో ఉన్న సుమారు 3.75లక్షల రికార్డులను ప్రాథమికంగా పరిశీలించగా, అందులో 3,897మంది ఖాతాదారులకు సంబంధించిన వ్యక్తిగత గుర్తింపు వివరాలు ఉన్నట్లు గుర్తించామని స్టాక్ ఎక్స్ఛేంజీకి తెలిపింది. థ్రెట్ ఇంటెలిజెన్స్ సర్వీస్ ప్రొవైడర్, డిఫెన్స్ సైబర్ ఏజెన్సీ , భారత కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ హెచ్చరికలతో ఈ విషయం బయటపడింది. ఈ లీకైన సమాచారంలో ఖాతాదారుల పేర్లు, మొబైల్ నంబర్లు, పుట్టిన తేదీలు, ఈమెయిల్, నివాస చిరునామాలతో పాటు బ్యాంకు శాఖ వివరాలు, సీఐఎఫ్ గుర్తింపు సంఖ్యలు, రుణాలకు సంబంధించిన మెటాడేటా ఫైళ్లు ఉన్నట్లు బ్యాంకు గుర్తించింది. ఖాతాదారులకు హెచ్చరికలు , తక్షణ భద్రతా చర్యలు ఖాతాల్లోని డబ్బు సురక్షితంగా ఉన్నప్పటికీ డిజిటల్ బ్యాంకింగ్ సేవలను ఉపయోగించేటప్పుడు ఖాతాదారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఎస్‌బీఐ కోరింది. వన్‌టైమ్ పాస్‌వర్డ్(OTP), పిన్, పాస్‌వర్డ్‌లను ఎవరితోనూ పంచుకోవద్దని, అనుమానాస్పద ఫోన్ కాల్స్, ఫేక్‌మెసేజ్‌లు, ఈమెయిళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. ఈసైబర్ ఘటనపై వెంటనేరంగంలోకి దిగిన ఎస్‌బీఐ, సర్ట్–ఇన్ గుర్తింపు పొందిన ఒక స్వతంత్ర సైబర్ భద్రతాఏజెన్సీని నియమించిసమగ్ర పరిశీలనజరుపుతోంది. బయటపడిన సమాచారం ఎక్కడినుంచి లీకైంది, దాని పరిధిఎంత, భవిష్యత్తులో ఎలాంటిముప్పుపొంచిఉందనే అంశాలపైప్రస్తుతంముమ్మరంగా దర్యాప్తు కొనసాగుతోంది.

# రేపుఢిల్లీకి సీఎంచంద్రబాబు. అర్ధరాత్రికితిరిగి అమరావతికి

రాజకీయ, పరిపాలనా వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై కేంద్ర ప్రభుత్వ పెద్దలతో చర్చించే అవకాశం ఉందన్న చర్చ సాగుతోంది. అయితే ఈ పర్యటనలో ఎవరెవరితో సమావేశాలు నిర్వహిస్తారు, ఏయే అంశాలపై చర్చిస్తారనే దానిపై అధికారికంగా పూర్తి వివరాలు వెల్లడికావాల్సి ఉంది. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన సహకారం, పెండింగ్‌లో ఉన్న అంశాలపై ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనలో చర్చలు జరిపే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో అంచనాలు వ్యక్తమవుతున్నాయి. అయితే నిర్దిష్ట సమావేశాలు, చర్చల అంశాలపై అధికారిక సమాచారం అందుబాటులోకి వచ్చిన తర్వాతే స్పష్టత రానుంది. మరోవైపు రాష్ట్రంలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటన ఆసక్తికరంగా మారింది. రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు, ప్రభుత్వ కార్యక్రమాలు కొనసాగుతున్న సమయంలో చంద్రబాబు ఢిల్లీ పర్యటనకు వెళ్తుండటంతో ఈ పర్యటనలో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయన్నది ఉత్కంఠ రేపుతోంది. రేపు మధ్యాహ్నం ఢిల్లీకి బయలుదేరనున్న ముఖ్యమంత్రి. అక్కడి కార్యక్రమాలను ముగించుకుని అర్ధరాత్రికి అమరావతికి తిరిగి చేరుకోనున్నారు. అయితే పర్యటనకు సంబంధించిన పూర్తిషెడ్యూల్, సమావేశాల వివరాలు అధికారికంగా వెల్లడైతే మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# ఓటర్లజాబితాపై రగడ.. సీఈసీరాజీనామాకు పార్టీలడిమాండ్!

సమావేశానికి హాజరైన ఆయా పార్టీల ప్రతినిధులు వాకౌట్ చేసి, ప్రస్తుత చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గతంలో జరిగిన ఓటర్ల జాబితా సవరణలో పారదర్శకత లోపించిందని, నిబంధనలకు విరుద్ధంగా ఏకంగా 74 లక్షలకు పైగా ఓట్లను జాబితా నుంచి తొలగించారని డీఎంకే లీగల్ వింగ్ జాయింట్ సెక్రటరీ ఐ. పరాంతమెన్ తీవ్రంగా ఆరోపించారు. తొలగించిన ఓటర్ల వివరాలపై ఈసీ ఎలాంటి సమాధానం చెప్పలేదని, ప్రస్తుత సీఈసీ ఆధ్వర్యంలో జరిగే ఏ ఎన్నికల ప్రక్రియ విశ్వసనీయత కోల్పోతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ వైఫల్యానికి నైతిక బాధ్యత వహిస్తూ సీఈసీ స్వచ్ఛందంగా తప్పుకోవాలని, లేదంటే రాజ్యాంగబద్ధంగా తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌కే కట్టుబడి ఉంటామని, కాంగ్రెస్ సహా ఇతర పార్టీలు కూడా ప్రస్తుత ఈసీ నేతృత్వంలోని సమావేశాలకు హాజరుకాబోమని తేల్చిచెప్పాయి. యువత, మహిళల ఓట్లను అకారణంగా తొలగించారని రాష్ట్ర ఇంధన, న్యాయశాఖ మంత్రి ఆర్. నిర్మల్ కుమార్ మండిపడ్డారు. మరోవైపు, అఖిలపక్ష సమావేశాన్ని బహిష్కరించిన ఇతర పార్టీలకు భిన్నంగా ప్రధాన ప్రతిపక్షం అన్నాడీఎంకే ఈ భేటీకి హాజరైంది. తమ పార్టీ అభిప్రాయాలను, అభ్యంతరాలను ఎన్నికల సంఘం ముందు గట్టిగా వినిపించేందుకే సమావేశంలో పాల్గొన్నట్లు ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి డి. జయకుమార్ తెలిపారు. గత ఎస్‌ఐఆర్ ప్రక్రియలో సుమారు 97 లక్షల ఓటర్ల ఎంట్రీలు ప్రభావితమయ్యాయని, ఇందులో మృతి చెందినవారు, వలస వెళ్లినవారు, డూప్లికేట్ ఓట్లు ఎంతమందో స్పష్టమైన వివరణ ఇవ్వాలని అన్నాడీఎంకే డిమాండ్ చేసింది. అలాగే రాష్ట్రంలో వర్షాకాలం దృష్ట్యా నవంబర్‌లో నిర్వహించ తలపెట్టిన ప్రత్యేక క్యాంపుల తేదీలను వాయిదా వేయాలని కోరింది. ఓటర్ల జాబితాలో పారదర్శకతను పాటించి, తప్పులను సరిదిద్దిన తర్వాతే తదుపరి సవరణ చేపట్టాలని అన్ని పార్టీలు స్పష్టం చేశాయి

# విజయసాయిరెడ్డిని కలిసిన వైఎస్ షర్మిల.

ఈ సందర్భంగా ఇద్దరి మధ్య కాసేపు స్నేహపూర్వక వాతావరణంలో సంభాషణ సాగింది. అయితే, విజయసాయి రెడ్డి వైసీపీ నుంచి బయటకు వచ్చిన తర్వాత జగన్‌మోహన్ రెడ్డి వైఖరిపై, పార్టీ నిర్ణయాలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్న విషయం తెలిసిందే. అంతేకాకుండా, అసలైన రెడ్డి సామాజికవర్గానికి సరైన ప్రాధాన్యత దక్కలేదని ఆరోపిస్తూ త్వరలోనే కొత్త రాజకీయ పార్టీ పెట్టబోతున్నట్లు ఆయన ప్రకటించారు. మరోవైపు షర్మిల కూడా మొదటి నుంచీ జగన్ విధానాలపై ఘాటు వ్యాఖ్యలు చేస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో జగన్‌పై అసంతృప్తితో ఉన్న ఈ ఇద్దరు నేతలు ఒకేచోట కలవడం రాజకీయ వర్గాల్లో కొత్త ఊహాగానాలకు తావిచ్చింది. కాగా, షర్మిల రాకపై విజయసాయి రెడ్డి సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ ఆత్మీయ పోస్ట్ చేశారు. డాక్టర్ వైఎస్సార్ గారి మనుమరాలు, షర్మిలమ్మ కుమార్తె అయిన చిరంజీవి అంజలి వివాహ పత్రికను ఇచ్చి, కుటుంబ సమేతంగా వచ్చి వధూవరులను ఆశీర్వదించాల్సిందిగా షర్మిలమ్మ తనను ఆహ్వానించారని ఆయన ఎక్స్ వేదికగా వెల్లడించారు.

# విడదలరజినీని నెట్టేసినఎస్ఐ. కిందపడ్డ మాజీమంత్రి!




చిలకలూరిపేట అక్టోబర్ 24 నేటి మాఅక్షరం మీఆయుధం

చిలకలూరిపేటలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. మాజీ మంత్రి విడదల రజినీని పోలీసులు కింద పడేశారు. గత మూడు రోజులుగా ఆమెను పోలీసులు గృహనిర్బంధం చేశారు. తాజాగా ఆమెపై పోలీసుల దౌర్జన్యం చేయడం స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి విడదల రజినీని కలిసేందుకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఎవరూ రాకుండా పోలీసులు తీవ్ర ఆంక్షలు విధించారు. ఎడ్లపాడు జెడ్పీటీసీ అభ్యర్థి పందుల బుల్లబ్బాయిని నామినేషన్ దాఖలు చేయకుండా పోలీసులు అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలోనే తనను కలిసేందుకు వచ్చిన బుల్లబ్బాయిని పరామర్శించేందుకు విడదల రజిని ఇంటి నుంచి బయటకు వచ్చే ప్రయత్నం చేశారు. ఆ సమయంలో అక్కడే ఉన్న చిలకలూరిపేట రూరల్ ఎస్‌ఐ ప్రియాంక ఆమెను అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరగగా, ఎస్‌ఐ ప్రియాంక విడదల రజినీపై దౌర్జన్యానికి దిగారు. తోసేయడంతో ఆమె కింద పడిపోయారు. మాజీ మంత్రి ఇంట్లోనే పోలీసుల దౌర్జన్యపై వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

# ఏపీహైకోర్టులో వైఎస్సార్‌సీపీ లంచ్‌మోషన్ పిటిషన్




అమరావతి అక్టోబర్ 24 నేటి మాఅక్షరం మీఆయుధం

అమరావతి : స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, నామినేషన్ల ప్రక్రియలో చోటుచేసుకున్న పరిణామాలపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వైఎస్సార్‌సీపీ లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణకు హైకోర్టు అనుమతిచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో తమ పార్టీ అభ్యర్థులను పోలీసులు అక్రమంగా అరెస్టులు, గృహనిర్బంధాలు చేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు. అక్రమ నిర్బంధంలో ఉన్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థులందరినీ వెంటనే విడుదల చేయాలని, వారందరూ నామినేషన్లు వేసేందుకు తగిన పోలీసు భద్రత కల్పించాలని కోరారు. నామినేషన్ల గడువును కనీసం 48గంటలు తగ్గకుండా పొడిగించాలని పిటిషన్‌లో అభ్యర్థించారు. నామినేషన్లు దాఖలు చేయడానికి అన్ని జిల్లా కార్యాలయాలతో పాటు కలెక్టరేట్లలోనూ తగిన ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. నామినేషన్లు వేస్తున్న అభ్యర్థులను టీడీపీ శ్రేణులు అడ్డుకుని, నామినేషన్ పత్రాలను చించేస్తూ భౌతికదాడులకు పాల్పడుతున్నారని అటువంటి వారిపైకఠిన కేసులునమోదు చేయాలని కోరారు.

# 58కేసులువేసి స్థానికఎన్నికలను అడ్డుకునేకుట్ర: బొండా ఉమధ్వజం



అమరావతి అక్టోబర్ 24 నేటి మాఅక్షరం మీఆయుధం

వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు జగన్‌పై తీవ్ర స్థాయిలో మండిపడ్డ టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమ; జగన్ అవినీతికి పారిశ్రామికవేత్తలు బలి అయ్యారని విమర్శ బొండా ఉమ....ఎమ్మెల్యే... టీడీపీ నేత. జగన్ అవినీతికి పారిశ్రామిక వేత్తలు బలి అయ్యారు.. జైల్ కు వెళ్లారు.. అసలు జగన్ కుఎన్నికలు జరగడం ఇష్టం లేదు... ఎన్నికలపై తప్పుడు కేసులు వేస్తున్నారు. సుప్రీంకోర్టు. హై కోర్ట్ మొట్టికాయలు వేసినా. కార్యకర్తలని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు జగన్ ప్రెస్ మీట్ అంతా అవాస్తవం.. 58 కేసులు వేసి స్థానిక సంస్థల ఎన్నిక్లు జరక్కుండా అడ్డుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో...సీఎం చంద్రబాబు 2014 లో సీఎం అయ్యాక 1 శాతం ఏకగ్రీవం అయ్యాయి. జగన్ హయాం లో 21 శాతం ఏకగ్రీవాలు అయ్యాయి జగన్ దౌర్జన్యాలు. హత్యా రాజకీయాలు చేసి. . దొమ్మిలు.. కిడ్నాప్ లు చేసి.. ఏక గ్రీవాలు చేశారు.. నామినేషన్ వెయ్యడానికి వచ్చిన వారిని కార్ల తో వైసిపి నేతలు గుద్దించారు. భూమన కరుణాకర రెడ్డి నామినేషన్ పత్రాలు చించేశారు.. రోజా కూడా నామినేషన్ పత్రాలు చించేశారు

# వేలంకఎంపీటీసీ టీడీపీఅభ్యర్థిగా ఇంటి రామలక్ష్మి చెల్లారావు



కిర్లంపూడి. అక్టోబర్ 24 నేటి మాఅక్షరం మీఆయుధం

కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం వేలంక ఎంపీటీసీ స్థానానికి కూటమి మద్దతుతో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఇంటి రామలక్ష్మి చెల్లారావు నామినేషన్ దాఖలు చేశారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆశీస్సులతో నామినేషన్ ప్రక్రియ చేపట్టారు. వేలంక కూటమి నాయకులు గండే చల్లారావు, గండే పెదకాశీ, గండే చిన్న కాశీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం,ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలే తన విజయానికి దోహదపడతాయని అభ్యర్థి ఇంటి రామలక్ష్మి చెల్లారావు ధీమా వ్యక్తం చేశారు.కూటమి అభ్యర్థి ఇంటి రామలక్ష్మిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గండే చల్లారావు, గండే పెదకాశీ,గండే చిన్న కాశీ ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమం లో గండే రాయుడు,ఉప్పు కృష్ణ, కుంచే శ్రీరామ కొండలరావు, బేతాళ వీరబాబు,ఎరికిరెడ్డి రాజబాబు,గండే నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

# కోటనందూరు ఎంపీపీఅభ్యర్థిగా అంకంరెడ్డి సత్యనారాయణమ్మ నామినేషన్

## భారీ ర్యాలీతో తరలివచ్చిన టీడీపీ శ్రేణులు



కోటనందూరు అక్టోబర్ 24 నేటి మాఅక్షరం మీఆయుధం

కాకినాడ జిల్లా కోటనందూరు మండల పరిషత్ అధ్యక్ష (ఎంపీపీ) పదవికి టీడీపీ అభ్యర్థిగా అంకంరెడ్డి సత్యనారాయణమ్మ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, తుని ఎమ్మెల్యే యనమల దివ్య ఆశీస్సులతో అల్లిపూడి ఎంపిటిసి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. అంకంరెడ్డి బుల్లిబాబు ఆధ్వర్యంలో అల్లిపూడి గ్రామం నుంచి కోటనందూరు ఎంపీడీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, అభిమానులు ఈ ర్యాలీలో పాల్గొని నినాదాలతో సందడి చేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో అధికారులకు సత్యనారాయణమ్మ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈసందర్భంగా టీడీపీ నాయకులు అంకంరెడ్డి బుల్లి బాబు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు. కోటనందూరు మండల పరిషత్ అధ్యక్ష పదవికి తమ అభ్యర్థి అంకంరెడ్డి సత్యనారాయణమ్మ భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు గాడి రాజబాబు, పోతల సూరిబాబు, డాక్టర్ వెలగా వెంకట కృష్ణారావు, అంకంరెడ్డి గోపి, ఎల్.ఎస్.ఎన్. మూర్తి, పోలుపర్తి శ్రీనివాస్‌తో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కూటమిఅభ్యర్థులను గెలిపించాలని కాపుజేఏసీ విజ్ఞప్తి



కాకినాడ. అక్టోబర్ 24 నేటి మాఅక్షరం మీఆయుధం

రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ, జనసేన,బీజేపీల నుంచి పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని తెలగ,వంటరి,బలిజ,కాపు జేఏసీ రాష్ట్ర నేతలు పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం కాపు సామాజిక వర్గంతో పాటు అన్ని సామాజిక వర్గాలకు మేలు చేస్తుందని వారు చెప్పారు. శుక్రవారం కాకినాడలోని జిల్లా టిడిపి కార్యాలయంలో కాపు జేఏసీ నేతలు వాసిరెడ్డి ఏసుదాసు,ఆకుల రామకృష్ణ, ఆరేటి ప్రకాష్ తదితరులు ఈ సందర్భంగా మాట్లాడుతూ జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి పార్టీల అభ్యర్థులకు ఓటు వేయాలని కాపు సామాజిక వర్గాన్ని కోరారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో అరాచక ప్రభుత్వానికి గద్దెదించి కూటమి పార్టీలకు ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతు ఇవ్వాలని తాము రాష్ట్రవ్యాప్తంగా పర్యటన చేసి ప్రచారం చేసిన సంగతిని వారు గుర్తు చేశారు. 100శాతం కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థలన్నీ గెలుచు కుంటుందని వారు చెప్పారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఈ నారాయణ మున్సిపల్ మంత్రిగా ఎంతో చాకచక్యంతో ఈ వ్యవస్థలను నిర్వర్తించి ప్రజా మన్ననలను పొందుతున్నారన్నారు.తను సామాజిక వర్గ సమస్యలను, హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రంలో స్థానిక సంస్థలు విజయం సాధించాలని కోరుతూ పర్యటన చేస్తామని దాసు, ప్రకాష్,రామకృష్ణలు తెలిపారు.

# మామిడికుదురు జెడ్పీటీసీకి కూటమి 3పార్టీల నామినేషన్లు!

మామిడికుదురు అక్టోబర్ 24 నేటి మాఅక్షరం మీఆయుధం



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు జెడ్పీటీసీ స్థానానికి కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ మూడు పార్టీల అభ్యర్థులు వేర్వేరుగా నామినేషన్లు దాఖలు చేశారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు జడ్పీటీసీ స్థానం ఎస్సీ మహిళలకు రిజర్వ్ కావడంతో వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.జనసేన తరఫున నగరం ఏఎంసీ చైర్మన్ పెనుమాల లక్ష్మి గురువారం నామినేషన్ దాఖలు చేయగా, టీడీపీ తరఫున రాష్ట్ర అధికార ప్రతినిధి, రాజోలు పార్టీ ఇంచార్జి గొల్లపల్లి అమూల్య, బీజేపీ తరఫున మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమ కుమార్తె కృష్ణ శ్రీవల్లి శుక్రవారం నామినేషన్లు సమర్పించారు. ఒకే జడ్పీటీసీ స్థానానికి కూటమిలోని మూడు పార్టీల నుంచి అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడం స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. నామినేషన్ల ఉపసంహరణ, తుది అభ్యర్థుల జాబితా వెలువడే వరకు ఈ స్థానంలో తదుపరి పరిణామాలపై ఆసక్తి నెలకొంది.

# కోటనందూరు ఎంపీటీసీస్థానాలకు నామినేషన్లు.





కోటనందూరు అక్టోబర్ 24 నేటి మాఅక్షరం మీఆయుధం

కాకినాడ జిల్లా కోటనందూరు మండలంలో ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల సందడి తారాస్థాయికి చేరుకుంది.మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, తుని ఎమ్మెల్యే యనమల దివ్య అనుమతితో, మండల నాయకులు గాడి రాజబాబు, పోతల సూరిబాబు ఆశీస్సులతో, డాక్టర్ వెలగా వెంకట కృష్ణారావు ఆధ్వర్యంలో ఈ నామినేషన్ల కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. కోటనందూరు మండలంలోని రెండు ఎంపీటీసీ సెగ్మెంట్లకు అభ్యర్థులు శుక్రవారం నామినేషన్లు దాఖలుచేశారు. కోటనందూరు-1 సెగ్మెంట్ నుంచి దార్ల పార్వతి (BC), కోటనందూరు-2 సెగ్మెంట్ నుంచి జల్లు నూకరాజు (SC) మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో తమనామినేషన్ పత్రాలను అధికారులకు సమర్పించారు. జరిగిన ఈకార్యక్రమానికి పార్టీశ్రేణులు భారీగా తరలివచ్చాయి. నామినేషన్ల అనంతరం నాయకులు మాట్లాడుతూ కోటనందూరు మండలంలో కూటమి అభ్యర్థుల విజయం ఖాయమని ధీమావ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో రావాడ అమ్మాజీ, బోడపాటి సత్యనారాయణ, పంపన బోయిన శివన్నారాయణ, ఎల్.ఎస్.ఎన్ మూర్తి, చందక శ్రీను, పంపన బోయిన లోవ, అంకం రెడ్డి వెంకటేష్, దార్ల గోపి, జల్లు నాగరత్నం, పంపన బోయిన ఎర్రయ్య, పంపన బోయిన శివ, పల్లా వెంకట కిషోర్, షేక్ మీరాబాయి, పడాల్ సత్యనారాయణ, కొరుప్రోలు రఘునాథ్, పంపన బోయిననాగేశ్వరరావు, అంకంరెడ్డి సత్యనారాయణ, జల్లు సత్యనారాయణతో పాటు పెద్దసంఖ్యలో కార్యకర్తలు,నాయకులు,అభిమానులుపాల్గొన్నారు. మండలంలో ఎన్నికల వాతావరణం నెలకొందని, ప్రశాంతంగా నామినేషన్లు జరిగాయని అధికారులు తెలిపారు.

# తునిలోజనసేన విజయంతథ్యం

## చైర్మన్ పీఠంతో పాటు అన్ని వార్డుల్లోనూ కూటమి అభ్యర్థులదే గెలుపు





కోటనందూరు అక్టోబర్ 24 నేటి మాఅక్షరం మీఆయుధం

త్వరలో జరగనున్న తుని పురపాలక సంఘం ఎన్నికల్లో జనసేన పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని,చైర్మన్ పీఠంతో పాటు అన్నివార్డుల్లోనూ కూటమి అభ్యర్థులు గెలుపొందు తారని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన తుని పట్టణంలో తుని నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు యనమల కృష్ణుడు,కూటమి నాయకులు,కార్యకర్తలతో కలిసి జనసేన పార్టీ చైర్మన్ అభ్యర్థి శరకణం శ్రీలతకు మద్దతుగా ఎన్నికల ప్రచారంనిర్వహించారు. పట్టణంలోని గొల్ల అప్పారావు సెంటర్ నుంచి గురు వీధి వరకు సాగిన ప్రచారంలో పాల్గొని కూటమి అభ్యర్థులను గెలిపించా లని ఓటర్లను అభ్యర్థించారు. ఈసందర్భంగా కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి ప్రజల సంక్షేమం, పట్టణ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొంటూ, రానున్న పురపాలక ఎన్నికల్లో జనసేన, కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపిం చాలని ఓటర్లను కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్, పోల్నాటి శేషగిరిరావు, చోడిశెట్టి త్రిమూర్తులు స్వామి, చోడిశెట్టి గణేష్, సుంకర కృష్ణవేణి, దుగ్గన బాబ్జి,డా. చిట్ల కిరణ్, అడబాల సత్యనారాయణ, జనసేన కౌన్సిలర్ అభ్యర్థులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# ప్రభాస్ జన్మదినవేడుకలు ఘనంగా

## రాజమహేంద్రవరంలో సేవా కార్యక్రమం.. రక్తదానంచేసిన అభిమానులు





కాకినాడ. అక్టోబర్ 24 నేటి మాఅక్షరం మీఆయుధం

రెబల్ స్టార్ ప్రభాస్ జన్మదినోత్స వాన్ని పురస్కరించుకుని,రెబల్ స్టార్ కృష్ణంరాజు — ప్రభాస్ ఫ్యాన్స్ సేవా సమితి ఆధ్వర్యం లో శుక్రవారం ఉదయం 10:30 గంటలకు రాజమహేంద్రవరం తాడితోటలోని సంహిత డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహించారు.సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా నిర్వహిం చిన ఈ శిబిరం ద్వారా రక్తదానం పై అవగాహన కల్పించడంతో పాటు,అవసరమైన వారికి రక్తం అందించేందుకు అభిమానులు ముందుకు రావడం అభినంద నీయమని నిర్వాహకులు పేర్కొన్నారు.సేవా సమితి సిటీ అధ్యక్షులు సుబ్బు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి, సమితి వైస్ ప్రెసిడెంట్ కిషోర్ ఆహ్వానం మేరకు జనసేన పార్టీ సిటీ ఇన్‌చార్జి అనుశ్రీ సత్య నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రక్తదానం ప్రాముఖ్యతను వివరించి,స్వచ్ఛందంగారక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రభాస్ జన్మదినాన్ని సేవా కార్యక్రమంతో జరుపు కోవాలనే ఉద్దేశంతో ఈశిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు సమితి ప్రతినిధులు తెలిపారు. అభిమానులు తమ అభిమానాన్ని సామాజిక బాధ్యతతో మేళవిస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా సమాజానికి ఉపయోగ పడవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గుత్తుల సత్య నారాయణ(బుల్లి), వై.వి.డి.ప్రసాద్, గుణం శ్యాంసుందర్, నల్లనిశెట్టి వీరబాబు, దూడల శ్రీను తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వహణలో సహకరించిన వారందరికీ సేవా సమితి ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

# జడ్పీచైర్మన్ పదవిపై ఉత్కంఠ..

- మహిళా రిజర్వేషన్‌తో ఆసక్తికరంగా రాజకీయ సమీకరణాలు
- కడియం జడ్పీటీసీ అభ్యర్థులుగా రత్నం అయ్యప్ప,రత్నం మహేశ్వరి దేవి నామినేషన్లు





రాజమహేంద్రవరం అక్టోబర్ 24 నేటి మాఅక్షరం మీఆయుధం

తూర్పుగోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ పదవి జనరల్ మహిళకు రిజర్వ్ కావడంతో జిల్లా రాజకీయాల్లో చైర్మన్ పదవి కేటాయింపుపై ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలో కడియం మండల జడ్పీటీసీ స్థానానికి కూటమి అభ్యర్థులుగా రత్నం అయ్యప్ప, ఆయన సతీమణి రత్నం మహేశ్వరి దేవి నామినేషన్లు దాఖలు చేశారు.జిల్లా పరిషత్ చైర్మన్ పదవి కేటాయింపు విషయంలో ఎన్డీఏ కూటమి నాయకత్వం తీసుకునే నిర్ణయం కీలకం కానుంది.చైర్మన్ పదవిని జనసేన పార్టీకి కేటాయించిన పక్షంలో,మహిళా రిజర్వేషన్ నేపథ్యంలో రత్నం మహేశ్వరి దేవి అభ్యర్థిత్వంపై చర్చకు అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో ఆసక్తి వ్యక్తమవుతోంది. అయితే,చైర్మన్ పదవి కేటాయింపు,అభ్యర్థి ఎంపికపై ఇప్పటివరకు తుది నిర్ణయం వెలువడాల్సి ఉంది.ఒకవేళ చైర్మన్ పదవి జనసేన పార్టీకి కేటాయించని పక్షంలో రత్నం అయ్యప్ప కడియం జడ్పీటీసీ అభ్యర్థిగా తన పోటీని కొనసాగించే అవకాశం ఉంది. జిల్లా పరిషత్ చైర్మన్ పదవి ఎవరికి దక్కనుందనే అంశంపై కూటమి నాయకత్వం తీసుకునే నిర్ణయం కోసం రాజకీయవర్గాలు ఎదురుచూస్తున్నాయి. అభ్యర్థిత్వంపై అధికారిక ప్రకటన వెలువడిన అనంతరం రాజకీయ పరిస్థితులపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

